GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 28-10-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## 'ఉపాధి హామీ' పనిదినాలు పెరిగేనా..



- వచ్చే ఆర్థిక సంవత్సరానికి మొదలైన గ్రామసభలు
- ఈనెల 30వ తేదీ వరకు పనుల గుర్తింపు
- 2025-26లో పని దినాల్లో సగానికి పైగా కోత

**పెద్దపల్లి (క్రైమ్ మిర్రర్):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరానికి పని దినాలు పెంచాలని డిమాండ్ వస్తోంది. ఎన్నడూ లేనివిధంగా కేంద్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశ వ్యాప్తంగా పని దినాల్లో కోత విధించింది. అందులో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 34 లక్షల పని దినాలు కల్పించేందుకుగాను సంబంధిత అధికారులు గ్రామసభలు నిర్వహించి, ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం పనులను గుర్తించి అంచనాలను ప్రభుత్వానికి అందజేశారు. కానీ కేంద్ర ప్రభుత్వం విధించిన కోతల వల్ల జిల్లాకు 13.99 లక్షల పని దినాలను మాత్రమే కేటాయించారు. ఈ పని దినాలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఫిబ్రవరి, మార్చి నెలలో ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించే పరిస్థితి లేకుండాపోయింది. ఆ సమయంలో వ్యవసాయ పనులు ఉండవు. యేటా ఫిబ్రవరి, మార్చి నెలలోనే ఉపాధి పనులు ఎక్కువగా జరుగుతుంటాయి.

మిగతా 2లో

## మొంథా తుఫాను దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేయవద్దు
- మొంథా తుఫాను దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 27:** మొంథా తుఫాను దృష్ట్యా అప్రమత్తంగా ఉండి, రానున్న రెండు, మూడు రోజుల పాటు పంట కోతలు చేయవద్దని జిల్లా కలెక్టర్ రైతులను కోరారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, మొంథా తుఫాన్ దృష్ట్యా ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రైతులు రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు పంట కోతలు చేపట్టవద్దని తెలిపారు. పంట నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంట కోతలను రైతులు 3 రోజులు వాయిదా వేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిచివస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారు
- 3 నెలల్లో ప్రభుత్వం కూలిపోవడం ఖాయం
- ఆర్.ఎల్.డి పార్టీ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ అవకాశాలు

-యువత రాజకీయాల్లోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలి

- తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్
- కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుంది

6లో

## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ల పంపిణీ

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** ప్రాథమికోన్నత పాఠశాల బెగుళూరు లో జిల్లాల సమ్మిరెడ్డి గారి ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఉపాధ్యాయులు మడక మధు ఆధ్వర్యంలో 120 స్టీల్ వాటర్ బాటిళ్లను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి కాటారం డి.ఎస్.పి సూర్యనారాయణ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య ఉండాలని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని దానికోసం నిరంతరం కృషి చేయాలని, ఉత్తమ సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిత్వ నిర్మాణం సేవాభావం,నైతిక విలువలు నేర్పాలని మెరుగైన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి ఎంఈఓ ప్రకాష్ బాబు సిఐ అండ్ ఎస్సై గ్రామ పెద్దలు పాఠశాల శ్రేయోభిలాషులు కటకం అశోక్ చల్ల ఓదెలు శివరాజ్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# గొర్రెల మంద పైకి దూసుకెళ్లిన "ఆర్టీసీ బస్సు" 40 గోర్లు మృతి





**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 27:** పొట్ట కూటికోసం గొర్రెలు మేపుకుంటు జీవనం సాగించే గొర్రెల కాపారుల బతుకు మీద ఆర్టీసీ బస్సు రూపంలో యమ పాశం అయి కూసుంది. మెదక్ జిల్లా కొల్చారం లోతు వాగు వద్ద కౌడిపల్లి మధ్యలో గొర్ల మంద పైకి ఆర్టీసీ బస్సు అతి వేగంగా దూసుకెల్లడంతో 43 గొర్లకు పైగా మృతి చెందాయి. అయితే నర్సాపూర్ నుండి మెదక్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆర్టీసీ బస్సు అదుపుతప్పి గొర్ల మంద పైకి దూసుకెల్లడంతో ఈ ప్రమాదం జరిగిందని అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. 43 గొర్రెలతో పాటు మరికొన్ని గొర్రెలు కూడా కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గొర్రెలు మృతి చెందడంతో యజమాని బోరున విలపించారు. ఈ హృదయ విదారక ఘటన చూసి ఆ బస్సులో ప్రయాణించే ప్రయాణికులు కూడ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సంఘటన గురించి గొర్రెల యజమాని స్పందించారు. నర్సాపూర్ నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు ముందున్న గొర్ల మంద ని చూసుకోకుండా బస్సుకు అడ్డంగా నేను చేయి చాపిన బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా 43 గోర్లు మరణించాయని గొర్ల యాజమని తెలిపారు. దీంతో పాటుగా గొర్లతో పాటు తనపైకి కూడా బస్సు దూసుకొచ్చిందని నేను తృటిలో తప్పించుకున్నానని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. మాకు జరిగిన ఈ నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడే ఉన్న మరొక యజమాని మాట్లాడుతూ.. కౌడిపల్లి- కొల్చారం మధ్యలో గల టర్నింగ్ వద్దకు రాగానే లోతు వాగు వద్ద ఆర్టీసీ బస్సు ముందు మూడు కార్లు అడ్డుగా ఉండగా కూడా డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడిపిస్తూ తమ గొర్లమందపైకి బస్సు దూసుకు రావడం జరిగిందని, అలాగే గొర్ల మందుతో పాటు మా మనిషి కూడా అక్కడే ఉన్నాడని, గొర్లమంద ఉన్నదని చెయ్యి ఊపి చెబుతున్నా చూసుకోకుండా గొర్ల మంద పైకి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సును నడిపించి 43 గొర్ల మరణానికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కొప్పుల ఈశ్వర్ అరెస్టు అక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్)** గొల్లపల్లి మండల కేంద్రం లో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ప్రెస్మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్ మాట్లాడుతూ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం యొక్క అభివృద్ధి మీద చర్చ కి సిద్ధమా అని సవాల్ విసిరి, సవాల్ స్వీకరించిన తరువాత వచ్చిన మాజీ మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్ ని అరెస్ట్ చెపించడం అప్రజాస్వామికం అన్నారు. మీ ప్రభుత్వం లో ఎం జరిగిందో చర్చ కి రాకుండా అరెస్టు చేయడం మీ యొక్క అసమర్థ పాలన కి అద్దం పడుతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుగుతున్న పరిణామాలు అన్ని గమనిస్తున్నారు అన్నారు.. నక్క శంకర్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో సర్కారు కాకుండా సర్కాసు నడిచేలా ప్రభుత్వం వ్యవహరిస్తుంది అన్నారు. ప్రభుత్వం పనులు చేయాల్సింది పోయి కమిషన్ ల కోసం మంత్రులు కొట్టుకునే స్థాయికి వచ్చిందన్నారు. సంక్షేమ శాఖ మంత్రి సవాల్ విసిరి స్వీకరించి వచ్చిన తరువాత తోక ముడిచారు అన్నారు. మీరు చేసే సర్కాసు తో ప్రజలు విసిగిపోయారు అన్నారు. జూబ్లీ హిల్స్ లో మీకు తగిన గుణపాఠం చెబుతారు అన్నారు. గోస్కుల రాజన్న మాట్లాడుతూ బి ఆర్ ఎస్ హయం లో జరిగిన అభివృద్ధి తట్టుకోలేక అధికారం లోకి వచ్చిన తరువాత కూడా పాలన చేయకుండా ప్రతిపక్షం మీద నెపలు వేస్తూ కాలం వెల్లదిస్తున్నారు అన్నారు. ప్రభుత్వం వచ్చి 2 సంవత్సరాలు కావస్తున్న తట్టెడు మట్టి కూడా పోయని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. సవాల్ వేసే ముందు ఆలోచించు. మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, బి ఆర్ ఎస్ వి మండల అధ్యక్షుడు ఆవారి చందు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగరెడ్డి, బోయపోతు గంగాధర్, గొల్లపల్లి మాజీ ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, బలభక్తుల కిషం, మాజీ సర్పంచులు నల్ల శ్యామ్, సిద్దంకి మల్లారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోలి లక్ష్మి గంగరెడ్డి, గోస్కుల రాజన్న, గోవిందుల లావణ్య జల్పతి, బొల్లం గంగరాజాం, కార్మిక శాఖ అధ్యక్షులు సామల వీరస్వామి, బీ ఆర్ స్ మీడియా సెల్ అధ్యక్షులు కోమల్ల జలందర్, యూత్ మండల ఉపాధ్యక్షులు కూన రాజేందర్ నాయకులు కనుకుట్ల లింగరెడ్డి, కలకోట సత్యం, ఎరవేనీ కన్ను, పుట్టపాక సత్యం, తాండ్ర కిరణ్, ధావుల రాకేష్, గంగారెడ్డి, బాపన్న తదితరులు పాల్గొన్నారుయాలి అన్నారు.






# అయ్యప్ప భక్తులకోసం బీఎల్ఆర్ అన్నప్రసాద వితరణ..ఆరో రోజు భక్తుల రద్దీ

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్,అక్టోబర్ 27:** మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) ఆధ్వర్యంలో జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఆరో రోజు సోమవారం భక్తులతో కిటకిటలాడింది. దాదాపు 2,500 మంది అయ్యప్ప స్వామి, ఆంజనేయ స్వామి, శివ స్వామి మాలధారణ చేసిన భక్తులు ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా బీఎల్ఆర్ బ్రదర్స్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా మా బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మాలధారణ చేసిన వేలాది మంది భక్తులకు 41 రోజులు నిరంతరంగా అన్నప్రసాద వితరణ చేయడం గర్వకారణం. ఇది రాష్ట్రంలో ఎక్కడా లేని సేవ అని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ ముక్కాపాటి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, ఎల్. రవినాయక్, యాదగిరి, రైస్ మిల్లర్ గుడిపాటి నవీన్, 22వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జ్ డాక్టర్ గోవర్ధనచారి, బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఉపాధిహామీ' పని దినాలు పెరిగేనా...

కానీ ఆ పరిస్థితి లేకుండా పోయింది. దేశ వ్యాప్తంగా కూలీల వలసలను నిర్వహించేందుకు, కరువు కాటకాలు వచ్చినప్పుడు కూలీలకు పని కల్పించేందుకు 2005-06 సంవత్సరంలో అప్పటి యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకానికి చట్టబద్ధత కల్పించింది. ఈ పథకం ద్వారా ఆయా జిల్లాలకు కేటాయించే పని దినాల్లో 40 శాతం నిధులను మెటీరియల్ కాంపోనెంట్ కింద శాశ్వత నిర్మాణాల కోసం కేటాయిస్తారు. ఈ నిధులతో గ్రామపంచాయతీ, అంగన్వాడీ కేంద్రాల భవనాలు, ప్రహరీ నిర్మాణాలు, సిమెంట్ రోడ్లు, మురికి కాలువల నిర్మా ణాలు తదితర పనులను చేపడుతున్నారు. ఉపాధిహామీ పథకానికి చట్టబ ద్ధత కల్పించిన నాటి నుంచి గుర్తించిన పనులకు గాను పని దినాలను ఆయా ప్రభుత్వాలు కల్పించాయి. పెద్దపల్లి జిల్లాకు ఐదేళ్లలో 25 లక్షల నుంచి మొదలుకొని 30 లక్షల వరకు పని దినాలను కేటాయించారు. కానీ ఈ ఆర్థిక సంవత్సరంలో 50 శాతానికి పైగా కోత విధించడంతో కూలీలకు పనులు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే లేబర్ కాంపోనెంట్ కూడా తగ్గిపోవడం వల్ల గ్రామాల్లో శాశ్వత నిర్మాణ పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొన్నది. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను ఉపాధిహామీ పథకం ద్వారా పనులను గుర్తించేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, గ్రామసభలు నిర్వహిస్తున్నారు. యేటా గాంధీ జయంతి అక్టోబరు 2 నుంచి గ్రామసభలను ఆరంభించి నవంబర్ నెలాఖరు వరకు నిర్వహి స్తారు. ఈ గ్రామసభల్లో పనులను గుర్తించి లేబర్ బడ్జెట్ను రూపొంది స్తారు. ప్రధానంగా ఈ ఏడాది జల సంరక్షణ పనులతోపాటు వ్యవసాయ అనుబంధ పనులను గుర్తించాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. వ్యవసాయానికి సంబంధించి ఫాంపాండ్స్, గొర్రెలు, మేకలు, గేదెల షెడ్ల నిర్మాణానికి ఉపాధిహామీ పథకం ద్వారా పని దినాలను కేటా యించనున్నారు. ప్లాంటేషన్కు సంబంధించిన పనులను కూడా గుర్తిం చాలని పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డ్వామా సిబ్బంది గ్రామాల్లో పనులను గుర్తిస్తున్నారు. అయితే ఎప్పటిలాగానే వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా 35 లక్షల పని దినాలను గుర్తించాలని సం బంధిత అధికారులు నిర్ణయించారు.

# మంచిర్యాల జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా గుమ్మడి అంకుశ్ నియామకం

- తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి
- జిల్లా ఉపాధ్యక్షులుగా పస్పునూరి కుమారస్వామి



**మంచిర్యాల, అక్టోబర్ 27(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా కమిటీ విస్తరణలో భాగంగా తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో నూతన నియామకాలు చేపట్టారు అందులోభాగంగా మంచిర్యాల జిల్లా ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా గుమ్మడి అంకుశ్, జిల్లా ఉపాధ్యక్షులుగా పస్పునూరి కుమారస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు నెన్నెల మండల ఇంచార్జ్‌గా అన్నారం శంకర్, నస్పూర్ మండల ఇంచార్జ్‌గా గంగిపల్లి ఎల్లయ్య లను నియమిస్తూ రాష్ట్ర యూత్ గౌరవ అధ్యక్షులు సంగెపు ఎల్లన్న,రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక, రాష్ట్ర ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి తిరుపతి,జిల్లా అధ్యక్షులు సంగం లక్ష్మణ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దొడ్డిపల్లి శంకర్ చేతుల మీదుగా వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతన సభ్యులు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ ఆదేశానుసారం పనిచేస్తామని వారన్నారు. రాష్ట్ర , జిల్లా కమిటీల తరపున నూతన సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కంచర్ల కొమురయ్య , జిల్లా ఉపాధ్యక్షులు కోలిపాక రమేష్, జిల్లా కార్యదర్శి తాడూరి శంకర్, ఓరుగంటి ఎల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి రాసమల్ల కుమార్, జిల్లా కోశాధికారి నస్పూరి అంకన్న, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు చంద్రగిరి చంద్రమౌళి,పారెపల్లి మల్లయ్య,మొగుల్ల రాజయ్య ,ముప్పు రాజమల్లు తదితరులు పాల్గొన్నాచరు

# ఈనెల 31న భువనగిరిలో నిర్వహిస్తున్న సాంస్కృతిక రంగ రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, అక్టోబర్ 27(క్రైమ్ మిర్రర్):** ఈనెల 31వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగా కార్యకర్తలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సమావేశను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ " గోడపత్రిక " ను సంఘం బాధ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ శ్రమజీవుల సేదము నుండి వారి యొక్క కష్టాలను మర్చిపోవడానికి ఆట, ఆట, మాట పుట్టుకొచ్చిందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాల పైన, పాలకుల మోసాల పైన, పేదలకు భూమి దక్కాలన్న, కూలీ పెరగాలన్న వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఒక్కడి కావడానికి, పోరాడడానికి చేయడానికి అనేక రకాలైన పాటలు, నాటికలు, జానపద కళారూపాలు ఉపయోగపడ్డాయని అన్నారు. నేటి మనువాద సంస్కృతిని ఎదుర్కోవడానికి , పాలకుల మోసాలను మరింత అధ్యయనం చేసి వ్యవసాయ కూలీలను, పేదలను చైతన్యం చేయడానికి సాంస్కృతిక రంగం కీలకమని దానికోసం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 31న భువనగిరి పట్టణంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ రంగంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగం కళాకారులు, రచయితలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

- బీసీ జేఏసీ కల్వకుర్తి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసి తీరాలని డిమాండ్ చేస్తూ కల్వకుర్తి డివిజన్లో బీసీ ఉద్యమం ఉధృతం చేస్తామని కల్వకుర్తి బీసీ జేఏసీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కల్వకుర్తి పట్టణంలోని పద్మశాలి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు మాట్లాడారు. రిజర్వేషన్ల సాధన ఉద్యమంలో గత తొమ్మిది రోజులుగా కల్వకుర్తి పట్టణంలో వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తూ బీసీ ఉద్యమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నామని చెప్పారు. రాబోయే రోజులలో మండల బీసీ జేఏసీ కమిటీలు, గ్రామ కమిటీలు వేసి గ్రామ గ్రామాన రిజర్వేషన్ల ఆవశ్యకత తెలియజేయడానికి బీసీ జన చైతన్య యాత్ర నిర్వహించడానికి నిర్ణయించినట్లు వెల్లడించారు. అదేవిధంగా రాష్ట్ర బీసీ నాయకత్వం వెనకడుగు వేసిన కల్వకుర్తి బీసీ జేఏసీ కచ్చితంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా జనాభాలో సగం వాటా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డు లేని 50% నిబంధన బిసి రిజర్వేషన్లకు ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా బీసీ నాయకులంతా ఏకమై బీసీ రిజర్వేషన్లు సాధించుకుందాం అని పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు, కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# సకాలంలో పన్నులు చెల్లించి పుర అభివృద్ధికి సహకరించాలి

- పుర కమీషనర్ మెహెముద్ షైక్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి మున్సిపాలిటీ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పుర అభివృద్ధికి సహకరించాలని పురా కమిషనర్ మహమూద్ షేక్ కోరారు కల్వకుర్తి పురపాలక కార్యాలయంలో సిబ్బందితో సోమవారం ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. పట్టణ పరిధిలో పూర్తిగా 100% ఆస్తి పన్ను, నీటి కుళాయి పన్నులు వసూలు చేయాలనీ, షాపుల అద్దె పూర్తిగా వసూలు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల వివరాలు పూర్తిగా ఆన్లైన్ లో జియోటాగ్ చేయాలని వార్డు ఆఫీసర్స్ కు సూచించారు. పట్టణంలో మాంసం విక్రయదారులు పశువధ శాలలో మాత్రమే క్లీనింగ్ చేసుకోవాలని చెప్పారు. పట్టణ పరిధిలో నీటి కుళాయి కనెక్షన్స్ ఆన్లైన్ లో పొందుపరిచాలని, అనుమతి లేని నీటి కుళాయి కనెక్షన్స్ గుర్తించి వాటికి పెనాల్టీ విధించాలని ఏఈఈ కి తెలిపారు. జనన, మరణ ధ్రువీకారణ పత్రాలకు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్లైన్ లో పొందుపరిచాలని చెప్పారు. ఆసరా పెన్షన్స్ వెరిఫికేషన్ చేయాలని, పెన్షన్ లబ్ధిదారులు ఎవరైనా మరణిస్తే వెంటనే తొలగించాలని ఆదేశించారు. వీధి విక్రయ దారుల సర్వే పూర్తిచేసి, వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలనీ, బ్యాంకు లింకేజీ లు పెంచాలని మెప్మా వారికి ఆదేశించారు. పట్టణ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తలను వేరు వేరుగా కలెక్ట్ చేయాలనీ, పట్టణంలో ఎక్కడ కూడా చెత్త కనపడకుండా స్వీపింగ్ చేయాలని, మురికి కాలువలను శుభ్రపరచాలని సానిటరీ ఇన్స్పెక్టర్ కు ఆదేశించారు. సమావేశంలో ఏఈఈ షబ్బీర్ అహ్మద్, మేనేజర్ వీఎల్పీ రాజకుమారి నోరి, సానిటరీ ఇన్స్పెక్టర్ రంగన్న, అకౌంటెంట్ రమేష్, ఈఈ శివ, వార్డు ఆఫీసర్స్, బిల్ కలెక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోషల్ మీడియాతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్ ఐ యుగేందర్ గౌడ్

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని గాయత్రి హై స్కూల్ విద్యార్థులతో వలిగొండ సబ్ ఇన్స్పెక్టర్ యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ సాంఘిక మాధ్యమం సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకుని చాటింగ్ లు మీటింగ్ లతో జీవితాలని నాశనం చేసుకోవద్దని తెలియబరుస్తూ, విద్యార్థులతో ర్యాలి తీయడం జరిగింది.మీ ఉజ్వల భవిష్యత్తుకై పాటుపడుతూ,మీ తల్లిదండ్రుల మాట గౌరవిస్తూ,ఉపాధ్యాయుల మాట వింటూ, సమాజంలో తోటి వారిని గౌరవిస్తూ మీరు మీఉన్నత శిఖరాలను చేరుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ,ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నిస్సందేహంగా చెప్పొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## అమరులు ఉద్యమకారులు ఇప్పుడు గుర్తొచ్చారా

**సంగిశెట్టి క్రిస్టఫర్ టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన అమరులు ఉద్యమకారులు కల్వకుంట్ల కవితకు ఇప్పుడు గుర్తొచ్చారా అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. తెలంగాణ అంటేనే త్యాగాలు అనేక త్యాగాలతోటి 1200 మంది అమరత్వం ఇచ్చి వేలాదిమంది త్యాగాలు చేస్తే త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో మీ నాన్న కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరోజు కూడా ఉద్యమకారులను అమరుల కుటుంబాలను గుర్తించిన పాపాన పోలేదని ఆయన అన్నారు,కల్వకుంట్ల కవిత నిన్నగాక మొన్న అమరులకు ఉద్యమకారులకు క్షమాపణ చెప్పినంత మాత్రాన ఉద్యమకారులు కల్వకుంట్ల కవితను నమ్మే పరిస్థితులో లేరని ఆయన అన్నారు.ఏది ఏమైనప్పటికీ అమరుల ఉద్యమకారుల ఉసురు కచ్చితంగా కే సి ఆర్ బి ఆర్ ఎస్ పార్టీకి తగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కవితమ్మ మీనాన్నతో కేసీఆర్ తో క్షమాపణ చెప్పిస్తే కొంతమేరకు ఉద్యమకారులు ఆలోచిస్తారేమో అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటి వరకు ఉద్యమకారుల వూసే ఎత్తడం లేదన్నారు.

## ఏ జే ఆర్ ఫౌండేషన్ సహకారంతో ఆర్థిక సహాయం అందజేత

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బమహేష్ భార్య లలితకు డెలివరీ అయ్యి 45 రోజులు అవుతోంది. ఆ చిన్న పాప ఉమ్మ నీరు మింగడం వలన నీళ్ళపూరి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.వారు చాలా నిరుపేద కుటుంబం కావడంతో, మహేష్ ఒక్కరే పని చేసి కుటుంబాన్ని పోషిస్తున్నారు.ఈ విషయం తెలిసిన వెంటనే ఏ జె ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఏ జే ఆర్ టీం సభ్యులను ఆసుపత్రికి పంపించి,ఆ కుటుంబానికి రూ.5,000/ ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



## నవంబర్ 2న జరిగే యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**





**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సభ్యుల శాఖ కార్యదర్శుల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సిపిఎం పార్టీ లోని 35 సంవత్సరాల లోపు యువతి యువకుల మండల స్థాయి యువజన సమ్మేళనాన్ని నవంబర్ 2 వ తేదీన నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మేళనానికి రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని తెలిపారు కేంద్ర రాష్ట్ర పాలకులు ఎన్నికల్లో యువతీ యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారిని కులం మతం పేర్లతో విభజించి వారిని ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ వారిపై చెడు వ్యసనాలు,మద్యం మత్తులో ముంచి కాలం గడుపుతున్నారని విమర్శించారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఏటా కోటి ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి ఉద్యోగాలను కల్పించకా పోవడంతోపాటు ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ ప్రైవేట్, కార్పొరేట్ రంగాలను ప్రోత్సహిస్తూ నిరుద్యోగాన్ని సృష్టిస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో పర్యావరణ కాలుష్యం కానీ వివిధ రంగాలను ప్రోత్సహిస్తూ పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలను సృష్టించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్,వాకిటి వెంకటరెడ్డి, మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి,బూడిద మణెమ్మ, శాఖ కార్యదర్శులు పలుసం స్వామి,మారబోయిన నరసింహ, చేగురి నగేష్,ఈర్లపల్లి నరసింహ,ఉగ్రాటి పాపయ్య, నాయకులు వేముల నాగరాజు, కొండూరు సత్తయ్య, బూడిద సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం ఆలోచన లేదు: బాలు కత్తుల

**సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 27(క్రైమ్ మిర్రర్):** ఆకలి చావులు,అర్ధనాదాలు అభాగ్యుల ఆక్రందనలు రైతు ఆత్మహత్యలు బతుకులు చిత్రాలు కన్నీళ్లు పెట్టించే దృశ్యాలు చూసినపుడు అనిపిస్తుంది గొప్పగా చెప్పుకునే నా దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశమేనా అని.అభివృద్ధి అంటే రంగుల రాట్నం వలె మెరిసే బంగళాలు కార్లు కాదు. ఉవ్వెత్తున ఎగసి పడుతున్న పనికి రాని కట్టడాలు కాదు. విద్య వైద్యం ఉపాధి మౌలిక సదుపాయాలని ఎప్పటికీ తెలుస్తుందో ఈ స్వార్ధపు రాజకీయ నాయకులకు ఒక్క పక్క ప్రకృతి ప్రకోపంతో విలయ తాండవం ఆడుతున్నది. ఎవడు చూడు ఎట్లా సంపాదించాలి.ఎంత సంపాదించాలి.ఎవని మోసం చేయాలి.ఎట్లా దోసుకోవాలి అనే ఆలోచన తప్పా బాధ్యత గా ఆలోచించడం లేదు దేశ సంపదను విచ్చల విడిగా దోచుక తింటురు. పెళ్ళాం పేరు మీద, కొడుకు పేరు మీద, బిడ్డ పేరు మీద, ఆని పేరు మీద, ఈని పేరు మీద అని అడ్డము, నిలువు దోచుకుంటున్నారు ఎంత సంపాదిస్తే ఎవని కోసం..? ఎందుకు కోసం..? ఓ మాదిరిగా బతికెంత సంపాదన ఉంటే సరిపోదా..? నీ వెంట పట్టుక పోతావా అంటే అది లేదు. తల్లి గర్భం నుంచి ఎట్లా వచ్చినవో అట్లే పోతావు. అయినా ఎందుకు ఆశ అత్యాశ..? నువ్వు సంపాదించి నీ కన్న బిడ్డలను ఇంకా సోమరులుగా తయ్యారు చేయడం తప్పా... ఇంకోటి లేదు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు ఇంకా దగ్గర చేస్తావు అడవి పందిలా మేపి కష్టపడే



తత్వం తెలియకుండా పెంచుతావు. సమాజపు విలువలు లోకం పోకట తెలియకుండా చేస్తున్నావు. అధిక సంపాదన ఉంటే కంటికి కునుకు ఉండదు,మనసుకు శాంతి ఉండదు అన సంగతి మరిచి పోయి మాయదారి జబ్బులతో టమాటా పండు లెక్క తయ్యారు అవుతావు.ఎం లాభం బిర్యానీ తినాలని ఉన్న జొన్న గటుక తిని బతకవలసి వస్తుంది. ఏ ఒక్కరూ మహాసామ్రాట్ అశోక చక్రవర్తి ప్రేరణ పొంది తన ఆలోచన దిశగా ఎందుకు ఆలోచించటం లేదు. కూరత్వం నుంచి దాన శీలత వైపు అడుగులు వేస్తున్న ప్రజా సంక్షేమమే ముఖ్యం అని గొప్ప పరిపాలన అందించి చరిత్రలో మిగిలిపోయాడు అశోకుడు. ఇంకా మహనీయుల చరితలు ఎన్నో ఎన్నోనో స్ఫూర్తిదాయకం ... నాదేశంలో కానీ సంక్షేమాన్ని మరిచి స్వార్ధాన్ని పెంపొందిస్తున్నారు ఇదే కొనసాగితే రేపటి తరాలకు మనుగడ కరువవుతుంది ప్రజా సంక్షేమమే దేశ సంక్షేమం అవుతుంది

## భార్య కాపురానికి రావడం లేదని పెట్రోల్ పోసుకొని ఏఆర్ కానిస్టేబుల్ మృతి

**కామారెడ్డి క్రైమ్ మిర్రర్ :** భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెంది ఓ ఏఆర్ కానిస్టేబుల్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం కామారెడ్డి జిల్లా అడ్లూరు శివారులోని రాధా సత్సంగ్ వెనకాల జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం....కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామానికి చెందిన టేకులపల్లి జీవన్ రెడ్డి(37) కామారెడ్డి పోలీస్ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు.జీవన్ రెడ్డికి ముస్తాబాద్ మండలం మురాయిపల్లి గ్రామానికి చెందిన చందనతో వివాహం జరిగింది.వీరికి మోక్ష,కృతిక అనే ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.భార్యాభర్తల మధ్య గత రెండు మూడు సంవత్సరాల నుండి గొడవలు జరుగుతున్నాయి. ఏడాదిన్నర నుండి చందన తన పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటినుండి జీవన్ రెడ్డి తన భార్య చందనకు ఎన్ని సార్లు అడిగినా కాపురానికి రావడం లేదు,ఇటీవల విడాకుల నోటీసు రావడంతో జీవన్ రెడ్డి తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు.సోమవారం ఉదయం 7:30 గంటల ప్రాంతంలో డ్యూటీ కి వెళ్తున్నానని చెప్పి బైక్ పై ఇంటి నుండి బయలుదేరాడు.ఇంటి నుండి వెళ్లిన జీవన్ రెడ్డి కామారెడ్డి పట్టణం అడ్లూర్ శివారులో గల రాధాస్వామి సత్సంగ్



అవసరం వెనకాల శవమై ఉన్నాడని సమాచారం వచ్చింది.పక్కనే పశువుల కాపరి మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు.దీంతో కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి,రూరల్ సీఐ రామన్ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.సమాచారం అందుకున్న కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఘటన స్థలానికి చేరుకొని మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడారు.ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీశారు.అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## టిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముజఫర్ అలీ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న పరిగి మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారితో పాటుగా పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ బాలయ్య, జగదీశ్, విష్ణు వర్ధన్ రెడ్డి, రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యం

- బిజెపి బిఆర్ఎస్ పార్టీలను నమ్మని ప్రజలు
- కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం తథ్యమని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు సూచించారు. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో సోమవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ, హైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, బిజెపి బిఆర్ఎస్ పార్టీలను జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు నమ్మడం లేదని వారు తెలిపారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42% ఇవ్వకుండా అడ్డుకుంటుందని, అలాగే పది సంవత్సరాలు తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి 8 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఎవరు అభివృద్ధి చేస్తున్నారు ప్రజలు గ్రహిస్తున్నారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులవుతున్నారని,అందుకే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిజెపి టీఆర్ఎస్ అభ్యర్థులకు డిపాజిట్ కూడా రాదని వారు ఎద్దేవ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరమటి.అంజిలయ్య గౌడ్, మండల బీసీ సెల అధ్యక్షులు డాక్టర్ మహేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ అధ్యక్షులు చింతకాయల. జంగయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## లాభార్జన కోసం ప్రజలను ఇబ్బందులు పెడతారా..?

- నిబంధనలు పాటించని ఇసుక ర్యాంప్ లని అడ్డుకుంటాం.
- హెచ్చరిస్తున్నా అధికారుల తీరులో మార్పు రావడం లేదు.
- సంబంధిత అధికారులు లంచాలతో ఒప్పందాలు చేసుకుంటున్నారా.?
- జిల్లాలో ప్రజలు అసౌకర్యాలకు గురైతే ఉపేక్షించేది లేదు.
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంజా సూర్య



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** నిభందనలు పాటించకుండా లాభార్జన కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ఇసుక ర్యాంపుల పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కుంజా సూర్య ప్రశ్నించారు.మండలంలోని ఇసుక ర్యాంపుల్లో నిర్వాహకులు నిభందనలు ఉల్లంగించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ రోడ్లపై లారీలను నిలపడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.లాభార్జన కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు మండిపడ్డారు.అనుమతికి మించి ఎక్కువ లారీలను తెచ్చి అక్రమాలకు తెరలేపుతున్నారని వార్తలు కూడా వస్తున్నాయని ఇన్ని జరుగుతుంటే జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు నిద్ర పోతున్నారా లేదా ఒప్పందాలు చేసుకున్నారా..?? అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఎన్ని సార్లు హెచ్చరించినా అధికారుల్లో, కాంట్రాక్టర్లలో మార్పు రావడం లేదని మా జిల్లా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రోజుకు ఎన్ని లారీల పర్మిషన్ ఇస్తున్నారు,లేకుంటే ఎక్కువ లోడింగ్ జరుగుతుందా, ఎందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని దీని వల్ల ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు వస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు అంటూ సంబంధిత అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులకు ఉద్యోగం ఇబ్బంది అనిపిస్తే వేరొక చోటుకు వెళ్లండి,మా ప్రజలు ఇబ్బంది పడుతుంటే మీరు ఎం చేయలేకపోతున్నారని అసహనం వ్యక్తం చేశారు.మండల ప్రజలు పడే బాధ అధికారులకు కనబడటం లేదా.. అనుమతులు ఇచ్చి రోడ్లపై ఇబ్బందులు పడేది మా జిల్లా ప్రజలేనని నిబంధనలు అతిక్రమించి వేల లారీలు రోడ్డు పై నిలుపుతుంటే ఇబ్బందులు పడుతున్నారని మండల ప్రజలు ఇబ్బందులు పడితే చూస్తూ ఉరుకోనని అన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపండి లేకుంటే నిబంధనలు పాటించని ర్యాంపులను మూసేయ్యండి అంటూ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసారు.కాంట్రాక్టర్లు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే కాదనమని ప్రజలకు సమస్యలు తెస్తా మంటే ఊరుకోమని అన్నారు.రోడ్డు పై పార్కింగ్ చేస్తూ ఒక్క లారీ కనిపించినా సహించేది లేదని,నిర్దిష్టమైన పార్కింగ్ ఉంటేనే ర్యాంప్ నిర్వహించండని లేదా ఆపేయండి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకపై ఇసుక ర్యాంప్ ల వల్ల జిల్లా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా సహించమని అవసరమైతే జిల్లాలో ఇసుక రాంప్ లు లేకుండా అడ్డుకుంటామని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఇలానే కొనసాగితే నిబంధనలు పాటించని ర్యాంపుల్లో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ర్యాంప్ లను ధిగ్బంధం చేసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు..

## దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 125 ఏళ్ల వేడుకలు

- విద్యార్థులకు ఓపెన్ హౌస్ ప్రదర్శన... ఎంతో ఉపకరిస్తాయి
- దేవరకొండ ఏ ఎస్ పి మౌనిక...
- పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం....

**దేవరకొండ టౌన్ అక్టోబర్ 27 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పోలీస్ స్టేషన్ 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ మౌనిక హాజరయ్యారు. ఓపెన్ హౌస్ సందర్భంగా పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, వివిధ విభాగాలు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి వివరించారు. విద్యార్థులకు పోలీస్ స్టేషన్లోని రిసెప్షన్, లాకప్, రికార్డు రూమ్, ఆయుధాగారం వంటి ముఖ్యమైన విభాగాలను చూపించారు. పోలీస్ అధికారులు తమ విధులు, బాధ్యతలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ.. విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన



కల్పించడం, పోలీసులకు-ప్రజలకు మధ్య సత్సంబంధాలు పెంపొందించడంలో ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపారు. ప్రజల రక్షణలో పోలీసుల పాత్రను, ముఖ్యంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని కోరారు.

విద్యార్థులు ఉత్సాహంగా వివిధ విభాగాలను సందర్శించి, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివకేశవ ఆలయంలో..కార్తిక సోమవారం ప్రత్యేక పూజలు

- శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** సోమవారం కావడంతో మండలంలోని ఆలయాలు శివయ్య నామస్మరణతో మార్మోగు తున్నాయి. పెద్ద ఎత్తున భక్తులు శివాలయాలకు వస్తున్నారు. ప్రత్యేకమైన కార్తిక సోమవారం కావడంతో భక్తులు శివకేశ వాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేకంగా పూజలు నిర్వహి స్తున్నారు. కార్తిక మాసం మొదటి సోమవారం కావడంతో పంచాక్షరి మంత్రంతో శైవ క్షేత్రాలు మార్మోగు తున్నాయి. ఆలయాలు కార్తిక శోభను సంతరించుకున్నాయి. కార్తిక మాసం తొలి సోమవారం కావడంతో మహా శివుడి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయమే శివయ్యను దర్శించుకుని.. ఆలయాల్లో కార్తిక దీపాలను వెలగించారు. పవిత్ర దినమైన కార్తిక సోమవారం నాడు భక్తులు గంగా స్నానం చేసి.. భక్తి భావంతో శివాలయాలను దర్శించు కున్నారు. కుటుంబ సమేతంగా ఆలయాలకు వచ్చిన భక్తులు పరమేశ్వరుడికి అభిషేకాలు చేస్తున్నారు. అనేక ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలు పెద్ద ఎత్తున కార్తిక దీపాలు వెలిగిస్తున్నారు. కార్తిక సోమవాం రోజున ఉపవాసం ఆచరించిన వ్యక్తికి కైలాస ప్రవేశం ఉంటుందని నమ్మకం. ఈ రోజున వ్రతం చేయడం వలన సకల పాపాలు తొలగిపోతాయని చెబుతారు భక్తులు. కుటుంబంలో సుఖసంతోషాలు, అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని అంటారు.



# కమిషన్ల కోసం పనిచేసే మంత్రులను భర్తరఫ్ చేయాలి

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )అక్టోబర్ 27 :** తెలంగాణ రాష్ట్రంలో కమిషన్ల కోసమే పనిచేసే మంత్రులను బర్తరఫ్ చేయాలని తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రథయాత్ర సోమవారం ఖమ్మం చేరుకుంది. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం పనిచేయని వారు నేడు మంత్రులుగా కమీషన్ల కోసమే పని చేస్తున్నారని వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు పరిశ్రమల్లో స్థానికులకు 95శాతం ఉద్యోగాలు కల్పించేలా చట్టం చేయాలన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థల్లో 25శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాలన్నారు. రాజీవ్ యువవికాసం పేరిట 5 లక్షల మంది నిరుద్యోగులకు వ్యక్తిగత రుణాలు ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలకు తులం బంగారం, గృహలక్ష్మి పథకం క్రింద రూ. 2500లు చెల్లించాలన్నారు.




అదేవిధంగా విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ లో గెలిచి వస్తే మంత్రి పదవి ఇస్తానని మోసం చేశారని, మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన రథయాత్ర ఖమ్మం చేరుకుందని, మిగతా జిల్లాల్లో కూడా ఈ యాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ అధికార ప్రతినిధి గౌర బీరప్ప, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటాచారి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గంట్యాల నరసింహారావు, కార్యదర్శి నూనె భాస్కరరావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్.కె జానీ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజల రక్షణలో రక్షణ దళ సేవలు వెలకట్టలేనివి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** దేశ ప్రజల రక్షణలో భాగంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహేశ్వరం ఏసిపి జానకి రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ జానకి రెడ్డి మాట్లాడుతూ భారత చైనా మధ్య జరిగిన యుద్ధంలో అక్టోబర్ 21న మన సైనికులు వీరోచితంగా పోరాడి దేశ భద్రత కోసం ప్రాణాలను అర్పించిన మరియు అంతర్గత భద్రత బాధ్యతలో భాగంగా అమరులైన పోలీసులను స్మరించుకోవడం కోసం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం జరుపుకుంటామని అందులో భాగంగానే రాచకొండ కమిషనరేట్ కమిషనర్ సుధీర్ బాబు నేతృత్వంలో అక్టోబర్ 21 నుండి 31 వరకు ప్రతిరోజు ఒక్కో కార్యక్రమం నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే సోమవారం నాడు బాలాపూర్ లో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని




అంతేకాకుండా బ్లడ్ డొనేషన్, విద్యార్థులకు వ్రాత పరీక్షల వంటి తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలుపుతూ ఎన్ని ఒత్తిళ్లు ఉన్న ప్రజల రక్షణ కోసం పాటుపడవలసినదేనని అందులో భాగంగానే దేశ రక్షణలో అసువులు బాసిన వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని ఏసీపీ జానకి రెడ్డి తెలిపారు.

# అల్కాపూర్‌లో ఇండియల్ బిల్డర్స్ అధినేత సురేష్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ అల్కాపూరిలో ఐడియల్ బిల్డర్స్ అధినేత సురేష్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించి అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సేవలు కొనసాగుతాయని సురేష్‌స్వామి పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతిరోజూ మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారం సేవలు భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు భోజన




సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తి, సేవ, సమర్పణలతో నిండిన ఈ కార్యక్రమం అయ్యప్ప మాలధారులకి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుందని సురేష్‌స్వామి అన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలి

**అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు సులిగే వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డిలు**

**గండిపేట(క్రైం మిర్రర్):** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వంతో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అత్తాపూర్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు సులిగే వెంకటేష్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు వినయ్‌రెడ్డిలు పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌లో బూత్ నెంబర్ 1, 15లలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని వారు ఓటర్లను విన్నవించారు. ఈ ప్రచారంలో నాయకులు ముఖేష్, బీరధర్, బూత్ అధ్యక్షులు సాయికుమార్, వర్ష తదితరులు పాల్గొన్నారు.

## అల్కాపూర్‌లో ఇండియల్ బిల్డర్స్ అధినేత సురేష్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం

**గండిపేట(క్రైం మిర్రర్):**మణికొండ మున్సిపాలిటీ అల్కాపూరిలో ఐడియల్ బిల్డర్స్ అధినేత సురేష్‌స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల నిత్య అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి నైవేద్యం సమర్పించి అన్నదానాన్ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం 40 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సేవలు కొనసాగుతాయని సురేష్‌స్వామి పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రతిరోజూ మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారం సేవలు భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తి, సేవ, సమర్పణలతో నిండిన ఈ కార్యక్రమం అయ్యప్ప మాలధారులకి ఆధ్యాత్మిక ఆనందాన్ని అందిస్తుందని సురేష్‌స్వామి అన్నారు.



# ఖమ్మం లో లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18 ఎస్సీలకు 14 ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75 అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు.దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.లక్కీ డ్రాలో అదృష్టం వరించి మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు.వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు మొబైల్ టాయిలెట్లు వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి జనార్ధన్ రెడ్డి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి నాగేంద్ర రెడ్డి సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి తిరుపతి ఎక్సైజ్ సిఐ కృష్ణ ఎక్సైజ్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి భారీ ఏర్పాట్లు

**కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల కోసం రంగారెడ్డి జిల్లాకు కేంద్ర ప్రభుత్వం తరపున కన్వీనర్‌గా నారగూడెం మల్లారెడ్డి, కోకన్వీనర్లుగా సంతోష్‌కుమార్, జ్ఞానేశ్వర్‌లను నియమించారు. సోమవారం వారిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఈ నెల 31వ తేదీన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించి రన్ ఫర్ యూనిటీ, ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్లమెంటు పరిధిలో మూడు రోజులు మూడు వేరు వేరు ప్రాంతాలలో యువకులతో ప్రజలతో నాయకులతో అందరూ కలిసి ప్రతీ రోజు 8 కిలోమీటర్ల నుంచి 10 కిలోమీటర్లు పాదయాత్ర చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.





# చాత్ పూజ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**గండిపేట(క్రైం మిర్రర్):** ఉత్తర్ రాష్ట్ర ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్ రాష్ట్ర ప్రజలు కార్తీకమాసంలో నిర్వహించే పూజా వేడుకల్లో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడ, హైదర్షాకోట్‌లలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చాట్ పూజ విశిష్టతను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తర రాష్ట్ర ప్రజలు చేసుకునే అతి పవిత్రమైన చాట్ ఊజల్లో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రపంచానికి వెలుగు ప్రసాదించే ఆ సూర్యభగవానున్ని ప్రార్థించడమే చాట్ పూజ ప్రత్యేకత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, సురేష్ గౌడ్, హరీష్ గౌడ్, ఆయన వెంట నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ భారీ మెజార్టీ సాధించడం ఖాయం

**మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో ఈసారి బీజేపీ భారీ మెజార్టీ సాధిస్తుందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్‌రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్‌నగర్ ప్రాంతంలో బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి మద్దతుగా సోమవారం ఇంటింటిప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పేదల సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, దేశ భద్రతా చర్యలు వంటి అంశాలు ఎంతో గొప్పగా ఉన్నాయన్నారు. మోదీ ప్రభుత్వ పథకాలు ప్రతి పౌరునికి, ప్రతి ప్రాంతానికి, ప్రతి వర్గానికి సమానంగా ఉపయోగపడుతున్నాయన్నారు. దేశం వికసీత్ భారత్ వైపు వేగంగా అడుగులు వేస్తుందన్నారు. ప్రజలు బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో ఎస్.వెంకటేష్, దేకొండ వేణుకుమార్, జోగు విజయ్, ప్రేమగణేష్, హర్ష, ముఖేష్, సాయికుమార్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో విజిలెన్స్ అవేర్‌నుస్ వీక్-2025 సమైక్య ప్రతిజ్ఞ చేసిన ఉద్యోగులు, సిబ్బంది

**గండిపేట(క్రైం మిర్రర్):** జాతీయ నిఘా అవగాహన వారోత్సవాల్లో భాగంగా (వర్సిటీలో విజిలెన్స్ అవేర్‌నుస్ వీక్–2025) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సోమవారం సమైక్యత ప్రతిజ్ఞను నిర్వహించింది. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్. జి.ఈ. సిహెచ్. విద్యాసాగర్ ఉద్యోగులతో సమైక్యత ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే, విధుల నిర్వహణలో పారదర్శకతను పాటిస్తామని, బాధ్యతతో మెలుగుతామని, ప్రభుత్వ సహాయం కోసం వచ్చేవారికి న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని వారి హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ లోనీ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో పనిచేస్తున్న విద్యాలయం ఉన్నతాధికారులు, బోధన, బోధ నేతర సిబ్బందితో పాటు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని సమైక్యత ప్రతిజ్ఞ చేశారు.



# అమరవీరుల పోలీసులకు జోహార్లంటూ మీర్పేట్ పోలీసుల సైకిల్ ర్యాలీ

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మీర్పేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మీర్పేట్ చౌరస్తా నుండి ప్రశాంతినగర్ వరకు మీర్పేట్ పోలీసులు పోలీసు అమరవీరుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మీర్పేట్ పోలీసులు పాఠశాల విద్యార్థులతో కలిసి అమరవీరుల పోలీసులకు జోహార్లంటూ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



# అధునాతన పద్దతిలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరిస్తాం







**రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** అధునాతన పద్దతిలో డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించి ఇబ్బందులకు శాశ్వత పరిష్కారాలు చూపిస్తామని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జీ, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడలో మొన్న కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న భూగర్భ డ్రై నేజీ వ్యవస్థ, నాలా పనులు మురికి నీరు పొంగిపోర్లుతుండడంతో స్థానికుల విజ్ఞప్తి మేరకు ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి బస్తీలలో పర్యటించారు. ఈ సందర్భంగా దగ్గరుండి జేసీబీ సహాయంతో వరద నీటిని వేరే మార్గం ద్వారా మళ్లించే పనులను చేపట్టించారు. త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ ప్రెసిడెంట్ అడికే జనార్ధన్, మన్మోన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మహేష్‌ముదిరాజ్, అడికే శివ, కార్తీక్‌ముదిరాజ్, సచిన్, కిరణ్, శంకర్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, రామ్కీ సిబ్బంది, రాకేష్, జీహెచ్‌ఎంసీ జవాన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నాశముక్తిభారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (మగ్గిడి )లో పిల్లలకి మాదకద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనారోగ్యాలు, పరిణామాలు,కష్టాలను అలాగే నష్టాలను క్లుప్తంగా వివరించడం జరిగింది మాదకద్రవ్యాలు నిర్మూలన అను అంశం పైపిల్లల చేత వ్యాసరచన పోటీ నిర్వహించడమైనది తద్వారా వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది పిల్లలచే మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్ కళాశాల మరియు అధ్యాపక బృందం సూపర్వైజర్ జ్యోతి సఖి సిబ్బంది శ్రీ వాణి పాల్గొనడం జరిగింది.






## గిరిజన సంక్షేమ శాఖ విశ్రాంత ఉపాధ్యాయుల ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోని విశ్రాంత ఉపాధ్యాయులు ద్వితీయ ఆత్మీయ సమ్మేళనం సోమవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ ఘనంగా జరిగింది . 1974 నుండి పనిచేసి విశ్రాంతి పొందిన ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు అందరూ కలిసి ఏర్పాటు చేసుకొని పాత స్నేహ సంబంధాలు గుర్తు చేసుకున్నారు. అందరూ కలిసి సరదాగా సహపంక్తి భోజనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ డిడిటిడబ్ల్యూ ఖమ్మం నారీ విజయలక్ష్మి గతములో ఖమ్మం జిల్లా లో సూపరిడెంట్ గా పనిచేసి విశ్రాంతి పొందిన కామేశ్వర రావు వసంతరావురిటైర్డ్ డిడిటిడబ్ల్యూ ,గతములో ఐటిడిఏ బీసీమ్ యందు ప్రాజెక్ట్ మానిటరింగ్ ఆఫీసర్ గా పనిచేసి విశ్రాంతి పొందిన నరసింహమూర్తి మొదలగు వారు హాజరై ఉన్నారు. ఈ సమావేశానికి 170 మంది రిటైర్ అయిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ ఆర్ శ్రీ రామ్ సింగ్ పిజిహెచ్‌ఎం రిటైర్డ్ డి మాధవ రెడ్డి ఎస్ పూర్ణచంద్రరావు జి అంజయ్య జి భీముడు ఎల్ గోపీచంద్ ఎస్ రాజేంద్ర ప్రసాద్ వి శ్రీనివాసరావు మొదలగు ఇతర ఉపాధ్యాయు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేత

**అందజేసిన ఆలయఈవో,చైర్మన్, ధర్మకర్తలు**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో అక్టోబర్ 31.10.2025 శుక్రవారం రోజు నుండి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడును. బ్రహ్మోత్సవంలో భాగంగా 03.11. 2025 సోమవారం రోజున స్వామివారి కళ్యాణ మహోత్సవానికి రావలసిందిగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాద్రి మోహన్ బాబు ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ధర్మకర్తలు రేకుల ప్రభాకర్,ఈతాప రాములు,ఆరూర్ వెంకటేశ్,మైసోళ్ళ వెంకటేశం,బండి రవికుమార్, కరుణాకర్,గజ్జెల అమరేందర్ ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం

**రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తు ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నవోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీ, రిటర్నింగ్ వాల్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను కలిసి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే మార్కండేయనగర్ కాలనీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో రిటర్నింగ్ వాల్ విషయంలో ఏ విధంగా రాజీ పడకుండా పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజా సౌకర్యార్థం సహకరించాలని రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్‌ఎంసీ ఈఈ నరేందర్‌ను ఆదేశించారు. ఇప్పటికే కోట్ల రూపాయలు వెచ్చించి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు బాగు చేశామని, ఇంకా ఏమైనా పూర్తికాని పనులు ఉంటే తమ దృష్టికి తీసుకురావానలి ఆయన తెలిపారు. తమ సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారానికి చోరవ చూపిన ఎమ్మెల్యేకి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. మార్కండేయనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వీడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యాంకుమార్, మాజీ అధ్యక్షుడు సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, గద్దె యాదగిరి, నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు కోట పవన్‌కుమార్, యూత్ సభ్యులు బాత్కు విజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

